నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**జీరో డిస్క్రిమినేషన్ డే**

జీరో డిస్క్రిమినేషన్ డే ను ఏటా మార్చి 1న నిర్వహిస్తారు. మనుషుల్లో జాతి, లింగ, వయస్సు, మతం, వైకల్యం అనేవి అడ్డుగోడలు కాదని, మనుషులంతా సమానమనే భావనను తెలియజేసేందుకు దీని ఉద్దేశం. ఈ డే ను UNAIDS డైరెక్టర్ మిచెల్ సిడిబే ప్రతిపాదనతో 2014 నుంచి ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది థీమ్ 'మేము కలిసి నిలబడతాం (We Stand Together)'.

nipuna
Every Wednesday Free Supplement
03.
2 ఏప్రిల్ 2025
పేజీలు 8

# మేనేజ్‌మెంట్ కోర్సులు.. భవిష్యత్తుకు రాచబాటలు

## కాలేజీలు – అందిస్తున్న కోర్సులు

- దేశంలో మేనేజ్‌మెంట్ కోర్సులు ఆఫర్ చేసే వివిధ విద్యా సంస్థలు బ్యాచిలర్ ప్రోగ్రామ్స్‌ను అందిస్తున్నాయి. ఇవి కొత్త విద్యా విధానం ప్రకారం నాలుగు సంవత్సరాల కోర్సులను అందించే దిశగా వెళ్తున్నాయి. కాకపోతే 3 సంవత్సరాల తరువాత ఎగ్జిట్ ఆప్షన్ ఉంది. ఎంచుకున్న రంగంపై విద్యార్థులకు లోతైన అవగాహనను అందిస్తున్నాయి. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తరువాత పని చేస్తూ, అనుభవం సంపాదించే అవకాశం ఉంటుంది. తరువాత మరింత చదవాలని ఎంచుకునే అవకాశాన్ని అంది స్తుంది. ఈ అవకాశాలు విద్యార్థుల కెరీర్ చాయిస్‌లను బట్టి ఎంచుకోవచ్చు. తరువాత MBA ప్రవేశ పరీక్షలైన CAT/ GMAT వంటి వాటిని రాయవచ్చు. టాప్ టైర్ MBA ప్రోగ్రామ్‌లకు దరఖాస్తు చేసినపుడు ఈ ఉద్యోగానుభవం ఉపయోగ పడుతుంది. వారి సెలక్షన్స్‌కు ఇది రాచబాట అవుతుంది.

**నార్సీ మోంజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (NMIMS-NPAT)**

- దీనికి నలభైమూడు సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. ఇది ఇంజినీరింగ్, సైన్స్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, కామర్స్, లా, ఆర్కిటెక్చర్, డిజైన్ ఇతర విభాగాల్లో కోర్సులను అందిస్తుంది.
- NPAT అనేది మేనేజ్‌మెంట్ డిగ్రీలో బ్యాచిలర్స్ ప్రోగ్రామ్‌లకు నిర్వహించే ప్రవేశ పరీక్ష. ముంబై, చండీగఢ్, బెంగళూరు, ఇండోర్, హైదరాబాద్, ధూలే, నవీ ముంబైలో క్యాంపస్‌లున్నాయి. 2024 నుంచి ఇది కొత్త విద్యా విధానానికి అనుగుణంగా నాలుగు సంవత్సరాల BBA ప్రోగ్రామ్‌ను అందిస్తుంది. మూడు సంవత్సరాల తర్వాత ఎగ్జిట్ ఆప్షన్ కూడా ఉంది.

**UG Courses Schools & Programs**

- Anil Surendra Modi School of Commerce –BBA/ B.Com (Hons.), B.Sc Finance, BBA Fin Tech
- Sarla Anil Modi School of Economics/School of Economics– B.Sc Economics
- School of Branding & Advertising. BBA- Branding and Advertising
- Pravin Dalal School of Entrepreneurship and Family Business Management. BBA Marketing, BBA Finance
- Center for International studies- BA (International Business) in collaboration with Kingston University, London. Dual Degree Programme in Business Administration
- **Exam Pattern:** It is a 100 minute MCQ based exam which tests you on Proficiency in English language (40), Reasoning and General Intelligence (40) and Quantitative and Numerical ability (40). Admissions are based on merit performance.

> **మేనేజ్‌మెంట్ సంబంధిత కోర్సుల్లో ఆసక్తి ఉన్న వారికి ఐఐఎంలు ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్ ప్రారంభించడం సువర్ణావకాశం. ఈ ఇంటిగ్రేటెడ్ కోర్సులు ఒకే సమయంలో BBA, MBA పొందవచ్చు. దీనివల్ల సమయం, వనరులను ఆదా చేస్తూ సమగ్రమైన శిక్షణ అనుభవాన్ని అందిస్తుంది.**

**ముఖ్య తేదీలు**

- ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్– మే 26 వరకు
- కంప్యూటర్ బేస్డ్ పరీక్ష– మార్చి 1 నుంచి మే 31 వరకు
- వీలైన తేదీల్లో పరీక్ష స్లాట్ బుక్ చేసుకోవాలి. పరీక్ష రిటేక్ చేసే అవకాశం కూడా ఉంది.
- దరఖాస్తు ఫీజు రూ. 2000 నుంచి రూ. 7000 వరకు ఉంటుంది. ఎంచుకున్న స్కూళ్ల సంఖ్యను బట్టి ఫీజు ఉంటుంది. గణితం లేదా స్టాటిస్టిక్స్ 10+2 చదవడం కొన్ని కోర్సుల్లో (eg: BBA Hons, BBA Finance, BBA Fintech, BSc Finance)
- ప్రోగ్రాం ఫీజు ఏడాదికి రూ. 1.5 లక్షల నుంచి రూ. 3.5 లక్షల వరకు ఉంటుంది.



వెబ్‌సైట్:http://www.npat.in/npat.html

**సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (SIU-SET)**

- ఇక్కడ చదవడానికి సుమారు 85 దేశాల నుంచి విద్యార్థులు వస్తుంటారు. ఇది ఒక మల్టీ డిసిప్లినరీ ఇన్‌స్టిట్యూట్. పుణె, నోయిడా, హైదరాబాద్, నాసిక్, నాగపూర్, దుబాయ్‌లలో క్యాంపస్‌లు ఉన్నాయి.
- డాక్టరేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్, డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లను ఇక్కడ అందిస్తున్నారు. లా, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ స్టడీస్, వైద్య, ఆరోగ్య శాస్త్రాలు, మీడియా, కమ్యూనికేషన్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, డిజైన్.
- SET అనేది సింబయాసిస్‌లోని వివిధ విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్ష. సెట్ టెస్ట్ ప్రవేశ పరీక్షతో కొన్ని ప్రోగ్రాం/ క్యాంపస్‌లలో ప్రవేశ అర్హత కలుగుతుంది. అందులో BBAకు సంబంధించినవి కొన్ని.

**Symbiosis Institute of Computer Studies and Research (SICSR) (BCA/ BBA-IT)**

- Symbiosis Centre for Management Studies (SCMS), Pune, Nagpur, Noida, Bengaluru, Hyderabad (BBA Honors/ Honors with research)
- Symbiosis Centre for Media & Communication (SCMC) (BBA Media Management/ Mass communication) and more Exam Pattern
- It is a 60 minute entrance exam. Online and No Negative marks. General English (16), General Awareness (16), Quantitative (16), Analytical & Logical Reasoning (12). The test score is scaled up to 70, while PI is for 30. So, your score on a total of 100 decides your final allotment.
- అప్లికేషన్ ఫీజు రూ. 2250. కావాల్సిన కాలేజీ, కోర్స్ సెలెక్ట్ చేసుకోవాలి. ప్రతి సెలక్షన్‌కు రూ. 1000 ఫీజు.
- ప్రోగ్రాం ఫీజు సంవత్సరానికి రూ. 3 లక్షల నుంచి 3.84 లక్షల వరకు ఉంటుంది.

వెబ్‌సైట్: https://www.set-test.org/

**ముఖ్యతేదీలు**

- ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్– ఏప్రిల్ 12
- కంప్యూటర్ బేస్డ్ పరీక్ష– మే 5, 11
- వీలైన రోజు పరీక్ష రాయవచ్చు. రెండు సార్లు రాస్తే బెస్ట్ ఆఫ్ టూ పరిగణనలోకి తీసుకుంటారు.

**క్రైస్ట్ యూనివర్సిటీ**

- ఈ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ బెంగళూరులో ఉంది. ఇక్కడ అనేక కోర్సులు ఆఫర్ చేస్తున్నారు. అందులో మేనేజ్‌మెంట్, కామర్స్‌లలో బిజినెస్ మేనేజ్‌మెంట్, హోటల్ మేనేజ్‌మెంట్, టూరిజం మేనేజ్‌మెంట్ కోర్సులు ఉన్నాయి.
- B.Com, B.Com ఆనర్స్, B.Com (స్ట్రాటజిక్ ఫైనాన్స్ ఆనర్స్) ఇతర కోర్సులతో అందిస్తారు. ఢిల్లీ NCR, పుణె, లావాసా ప్రాంతాల్లో కూడా క్యాంపస్ లున్నాయి.

**ముఖ్యతేదీలు**

- రెండో విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరితేదీ– ఏప్రిల్ 29
- కంప్యూటర్ బేస్డ్ పరీక్ష– మే 9
- ఎంట్రన్స్ టెస్ట్ తరువాత రౌండ్‌లో పర్సనల్ ఇంటర్వ్యూ, మైక్రో ప్రజంటేషన్ వంటివి ఉంటాయి.
- ఫీజు సంవత్సరానికి రూ. 2 లక్షల వరకు ఉంటుంది.
- వెబ్‌సైట్: https://christuniversity.in/

**ICFAI**

- ICFAI గ్రూప్ 11 యూనివర్సిటీలతో పాటు 9 బిజినెస్ స్కూల్స్, 7 టెక్నాలజీ స్కూల్స్, 8 లా స్కూల్స్ కలిగి ఉంది. ఇది 33 సంవత్సరాలకు పైగా శిక్షణ ఇస్తుంది. హైదరాబాద్‌లో క్యాంపస్ ఉంది. అలాగే డెహ్రాడూన్, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, జార్ఖండ్, నాగాలాండ్, మిజోరం, రాయ్‌పూర్, జైపూర్, హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా క్యాంపస్‌లున్నాయి.
- హైదరాబాద్‌లో BBA ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్/ క్లౌడ్ కంప్యూటింగ్ సైబర్ సెక్యూరిటీ ఆఫర్ చేస్తున్నారు. icfai బిజినెస్ స్కూల్ అడ్మిషన్స్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా చేస్తున్నారు.
- దరఖాస్తు ఫీజు– రూ. 750
- ఫీజు సంవత్సరానికి రూ. 2.80 లక్షల వరకు ఉంటుంది.
- వెబ్‌సైట్: https://www.ifheindia.org/icfai-business-school-hyderabad/ibs/ugprograms/bba
- Woxsen యూనివర్సిటీ, హైదరాబాద్ BBA కోర్సుతో పాటు ఇతర లా, ఇంజినీరింగ్ కోర్సులను అందిస్తుంది. ప్రవేశ ప్రక్రియ రాత పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూ ద్వారా ఉంటుంది.
- అకడమిక్ ప్రోగ్రాం ఫీజు సంవత్సరానికి సుమారు రూ. 3.8 లక్షల నుంచి రూ. 4.25 లక్షలు.
- వెబ్‌సైట్: https://woxsen.edu.in/
- హైదరాబాద్‌లో ఇతర ప్రముఖ కళాశాలలు కూడా ఉన్నాయి. అవి..
- విశ్వ విశ్వాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్
- గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్
- సెయింట్ ఫ్రాన్సిస్, హైదరాబాద్
- శివ శివాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్
- భద్రుక కాలేజీ

Sirisha Reddy
Director - Academics
Abhyaas Edu Technologies
+91 9849733780
www.gyanville.in



## గతి శక్తి విశ్వవిద్యాలయంలో..

**గతి శక్తి విశ్వవిద్యాలయంలో కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 21
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, సీఎస్ఈ, మేనేజ్‌మెంట్, ఏవియేషన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 30
- **వెబ్‌సైట్:** https://gsv.ac.in/careers

## సీఆర్ఆర్ఐలో...

**సీఎస్ఐఆర్- సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఆర్ఆర్ఐ)లో కింది పోస్టులు భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 209
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, జూనియర్ స్టెనోగ్రాఫర్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 21
- **వెబ్‌సైట్:** https://crridom.gov.in

## నేవీలో అగ్నివీర్..

**ఇండియన్ నేవీలో అగ్నివీర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టులు:** అగ్నివీర్ (మెట్రిక్ రిక్రూట్–ఎంఆర్)
- **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణత. నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 10
- **వెబ్‌సైట్:** https://www.joinindiannavy.gov.in

## సీసీఐఎల్‌లో...

**తాండూరులోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సీసీఐఎల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** ఆఫీసర్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 22
- **వెబ్‌సైట్:** www.cciltd.in